18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 10 డిసెంబర్ 2024
పేజీలు : 12

# ఆటోనా... పుష్పక విమానమా....

- పిల్లలను ఆటోలో కుక్కి... వెనకాల వేలాడదీసి ఇంటికి పంపిన ఉపాధ్యాయులు
- బడి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బడి పంతుళ్లు
- బడి పంతుళ్లే ఇలా చేయడంపై వెల్లువెత్తుతున్న విమర్శలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లను చూసాంకానీ... విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులే పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ముందు సోమవారం క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ కెమెరాకు చికింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం నవాబ్ పేట్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సోమవారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ ఆటల కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల నుండి విద్యార్థులను తీసుకోని ఉపాధ్యాయులు వచ్చారు.ఇంత వరకు బాగానే ఉన్న కానీ తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో ప్రమాదమని తెలిసిన కూడా ఒకే ఆటోలో పరిమితికి మించి సుమారు (17) మంది విద్యార్థులను దగ్గరుండి ఎక్కించి ఇంటికి ఉపాధ్యాయులు ప్రభు,విజయ్ కుమార్ పంపించారు.

మిగతా 3లో

## సోనియాగాంధీ

# ఋణం తీర్చుకోలేనిది

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 09) : తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించి ప్రత్యేక రాష్ట్రాన్నిచ్చిన సోనియా గాంధీకి రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉన్నామని, ప్రజల ఆశిస్సులతో ఆమె నిండు నూరేళ్ళు సంతోషంగా ఆయు రారోగ్యాలతో విరాజిల్లాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలసి కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం రోజే ఎన్ని అవాంతరాలు ఎదురైనా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి తెలంగాణ ప్రజలకు తల్లిగా సోనియాగాంధీ మారిందన్నారు.

మిగతా 2లో

# ప్రజావాణికి 118 దరఖాస్తులు

## దరఖాస్లులను సకాలంలో పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలి పారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాం తాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను

మిగతా 3లో



## చాణిక్య విజన్

# హై స్కూల్ బస్సుకు ప్రమాదం

- పంట పొలాలకు దూసుకెళ్లిన పాఠశాల బస్సు
- సుమారు 22 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం
- స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు
- బస్సు కండిషన్‌లో లేదు : డ్రైవర్ సత్యనారాయణ
- పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేశాం : సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ





మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9) : విద్యార్థులను వారి వారి ఇంటి వద్ద చేర్చడానికి తీసుకువెళ్లే పాఠశాల బస్సుకు భారీ ప్రమాదం తప్పింది. మేడ్చల్ పట్టణంలోని చాణక్య విజన్ హై స్కూల్ బస్సు డ్రైవర్ సత్యనారాయణ నిర్లక్ష్యంతో పంట పొలాలలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో దాదాపు సుమారు 22 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ....

మిగతా 3లో

## చర్చనీయాంశంగా

# మంచు ఫ్యామిలీ తగాదాలు

- మంచు మనోజ్ పై పదిమంది గుర్తు తెలియని వ్యక్తుల దాడి
- పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- దర్యాప్తు చేసి పూర్తి వివరాలు అందిస్తాం: సిఐ గురువారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):సినీ నటుడు మంచు మోహన్ బాబు కుటుంబ తగాదాలు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశంగా మారింది. తండ్రి కొడుకుల మధ్య ఆస్తి తగాదాలు జరిగాయని, మోహన్ బాబు మంచు మనోజ్ పై దాడి చేశారనే విషయాలు వాస్తవం కాదని మంచు మనోజ్ పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నారు.

మిగతా 2లో

## ఎమ్మెల్యేకు తారామతిపేట అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిది తారామాతిపేట్ గ్రామంలోని శ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మల్ రెడ్డి అభిషేక్ రెడ్డికి, వ్యవసాయ మార్కెట్ కమిటీ గడ్డి అన్నారం చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డికి వైస్ చైర్మన్ భాస్కర్ చారిని ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు వేరు వేరుగా కలిసి పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్, అబ్దుల్లాపుర్మెట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల భాస్కర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ చేగూరి వెంకటేష్, అయ్యప్ప టెంపుల్ ప్రధాన గురు స్వామి దుబ్బ సతీష్ గౌడ్, గురు స్వామి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎరుకల సాయి గౌడ్, నాయకులు శ్రీధర్, బిట్టు గౌడ్ సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.

# చర్చనీయాంశంగా మంచు ఫ్యామిలీ తగాదాలు



**మొదటిపేజీ తరువాయి...** సినీ నటుడు మోహన్ బాబు తనయుడు మంచు మనోజ్ పై ఆదివారం పదిమంది గుర్తు తెలియని వ్యక్తులు జల్ పల్లి మున్సిపాలిటీ మంచు టౌన్షిప్ లోని మోహన్ బాబు నివాసంలో దాడి చేశారు. ఈ విషయంపై మంచు మనోజ్ సోమవారం పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి మంచు మనోజ్ ఫిర్యాదు చేసిన వివరాలను సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జల్ పల్లి మున్సిపాలిటీ మంచు టౌన్షిప్ లో నివాసముంటున్న మోహన్ బాబు తనయుడు మంచు మనోజ్ పై పదిమంది గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారన్నారు. దాడి చేసిన వారు ఎవరు వారి వివరాలు మనోజ్ కి తెలియదని, కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేయలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో దాడి చేసింది ఎవరు, వారి కుటుంబ సభ్యులేన లేదా మంచు మోహన్ బాబు కుటుంబంలో ఏదైనా ఆస్తి తగాదాలు ఉన్నాయ అనే విషయాలపై దర్యాప్తు చేసి పూర్తి సమాచారం అందిస్తామని సీఐ తెలిపారు. దాడి చేసింది కుటుంబ సభ్యులు కాదని, కుటుంబ సభ్యులపై మంచు మనోజ్ ఫిర్యాదు చేయలేదని, గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని, ఆదివారం డయల్ 100కు కాల్ రాగానే రెస్పాండ్ అయ్యామని సీఐ తెలిపారు. అయితే ఈ దాడిలో తన భార్యకు కుటుంబ సభ్యులకు ఎలాంటి గాయాలు కాలేదని మంచు మనోజ్ ఒక్కరిపైనే దాడి జరిగిందని, ఘటన స్థలంలో కిరణ్ రెడ్డి విజయ రెడ్డి అనే వ్యక్తి సీసీ ఫుటేజీ మాయం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారని అన్నారు. ఇది ఇలా ఉండగా, దాడి చేసిన పదిమంది వ్యక్తులు ఎవరు, ఘటన స్థలంలో కిరణ్ రెడ్డి, విజయ్ రెడ్డి అనే వ్యక్తి సీసీ ఫుటేజిని ఎందుకు మాయం చేశారో అనే విషయాలపై దర్యాప్తు చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

## సోనియాగాంధీ రుణం తీర్చుకోలేనిది

**మొదటిపేజీ తరువాయి...**

అలా సాదించుకున్న తెలంగాణ కాస్తా గత పదేళ్ళుగా కుటుంబపాలనలో కుంటుపడిందన్నారు. తెలంగాణ ప్రజలు మళ్లీ పేదల పక్షాన ఆలోచన చేసే సోనియాగాంధీ పాలనపై నమ్మకంతో బీఆర్ఎస్కు బుద్ది చెప్పి రాష్ట్రంలో కాంగ్రెస్కు పట్టం కట్టారని అన్నారు. తెలంగాణ బంగారు తెలంగాణగా మారాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆశించిన ప్రజలు కాంగ్రెస్ కు అధికారం ఇస్తే వారి ఆశలకు అనుగుణంగానే రాష్టంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరుగ్యారంటీల అమలు కూడా విడతల వారిగా కొనసాగుతున్నాయన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అందులో బాగంగానే తాను బీసి రజక సామాజిక వర్గానికి చెందిన వాడినైనా శాసనసభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంటే జీర్ణించుకోలేని కొందరు ప్రభుత్వ కాళ్లలో కట్టెలు పెట్టే కార్యక్రమం చేస్తున్నారని, ఏది ఏమైనా ప్రజారంజక పాలన అందించం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, ఫరూఖ్నగర్ మండల పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బాల్రాజ్ గౌడ్, ర ఘు నాయక్, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూరి బస్వం, ముబారఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వజ్రోత్సవాలకి ఆహ్వానించిన ఉపకులపతి అల్దాస్ జానయ్య




రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )ఈనెల 20,21 తేదీల్లో జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆహ్వానించారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో సోమవారం ఉదయం ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన జానయ్య ఆహ్వాన పత్రికను అందించారు. ఉత్సవాలకు హాజరు కావడంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కూడా అల్దాస్ జానయ్య కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. అలాగే అనేకమంది మంత్రులని, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, రైతు, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలను కూడా అల్దాస్ జానయ్య కలిశారు. విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

## చీఫ్ మినిస్టర్ కప్ -2024 శంషాబాద్ మండల స్థాయి క్రీడల పోటీలకు సిద్ధం

శంషాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : యువ క్రీడాకారుల ప్రతిభని గుర్తించి వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలు 2024 గ్రామస్థాయి లో మున్సిపల్ పరిధిలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలలో డిసెంబర్ 10 నుండి 12 తేదీ వరకు పోటీలు శంషాబాద్ పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు శ్రీ ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి . నేడు శంషాబాద్ మండల అభివృద్ధి అధికారి శ్రీమతి జీ.మున్నీ క్రీడా ప్రాంగణాన్ని సందర్శిష్ణించి ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి,పుష్పలత,తిరుపతయ్య,రామకృష్ణ,యాదయ్యని ఏర్పాట్ల పైన సమీ క్షించారు. క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి క్రీడల పోటీలలో గెలు పొందిన క్రీడాకారులను తదుపరి జిల్లా స్థాయి పోటీలకు పంపానున్నారని తెలిపారు. క్రీడల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పన కోసం మున్సిపల్ సిబ్బంది సహాయం అందజేయాలని మున్సిపల్ కమిషనర్ ని కోరారు. గ్రామ స్థాయి మరియు మున్సిపల్ పరిధిలో గెలుపొందిన క్రీడాకారులు చీఫ్ మినిస్టర్ కప్ -2024 శంషాబాద్ మండల స్థాయి క్రీడల పోటీలకు పాల్గొనాలని మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిని శ్రీమతి జి.మున్ని ఒక ప్రకటనలో తెలిపినారు.మండల విద్యాధికారి శ్రీ లక్ష్మణ్ నాయక్ కూడా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

### చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర 09) : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరమని మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీరాజు అన్నారు. పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో లిఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వివిధ వార్డులకు చెందిన లబ్దిదారులకు చైర్ పర్సన్ కౌన్సిలర్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలో అర్హులెవరైన ఉంటే ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తూ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి, కందాడా అనుపమ సుప్రసేనా రెడ్డి, మోతే మణెమ్మ రామలింగం, పాశం అర్చనా దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలోనుంచి బంగారం చోరీ

### - నిందితున్ని రిమాండ్‌కు తరలించిన సిఐ కాంతారెడ్డి





షాబాద్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 09 ) :మహిళ మెడలో ఉన్న బంగారం ఎత్తుకెళ్లిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. షాబాద్ సీఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, కొందుర్గు మండలంలోని చిన్న ఎల్కిచర్ల గ్రామానికి చెందిన కావలి లక్ష్మి అనే మహిళ డిసెంబర్ 4న షాబాద్ మండలంలోని ముద్దెంగూడ గ్రామానికి వెళ్లేందుకు చిన్న ఎల్కిచర్ల బస్టాప్ వద్ద వేచి ఉన్నారు.అదే సమయంలో ఎలికట్ట గ్రామానికి చెందిన జక్కుల శివలింగం అక్కడికి చేరుకుని, తాను షాబాద్ వైపు వెళ్తున్నానని చెప్పి ఆమెను తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నాడు. షాబాద్ సమీపంలోని ఆన్మోల్ గార్డెన్ వద్దకు చేరుకునే సరికి, ఆమె మెడలో ఉన్న ఒక తులం బంగారు గొలుసును తీసుకుని పారిపోయాడు.బాధితురాలు వెంటనే షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీసీ కెమెరాల ఆధారంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆదివారం, సర్దార్‌నగర్ టీ స్టాల్ వద్ద టీ తాగుతున్న జక్కుల శివలింగంను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు తన దోషాన్న అంగీకరించడంతో, అతని వద్ద నుండి ఒక తులం బంగారం, సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు జక్కుల శివలింగం ఓ ప్రైవేట్ పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తుండగా, అతనిపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసులు ఉన్నాయని సీఐ కాంతారెడ్డి తెలిపారు. సోమవారం అతడిని రిమాండ్‌కు తరలించారు. ఈ దర్యాప్తులో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ నాయుడు, ఎస్ఐ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## కుమ్మరిగూడ గ్రామంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజలో పట్నం అవినాశ్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 09 ) :షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ పోనమోని కేతన రమేష్ యాదవ్, కుమార్ యాదవ్ ల నివాసంలో ఈ రోజు నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం పొనమొని రమేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములు భారీగా తరలివచ్చారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజను విజయవంతం చేశారు.

# చాణిక్య విజన్ హై స్కూల్ బస్సుకు ప్రమాదం

- పంట పొలాలకు దూసుకెళ్లిన పాఠశాల బస్సు
- సుమారు 22 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం
- స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు
- బస్సు కండిషన్‌లో లేదు : డ్రైవర్ సత్యనారాయణ
- పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేశాం : సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9) : విద్యార్థులను వారి వారి ఇంటి వద్ద చేర్చడానికి తీసుకువెళ్లే పాఠశాల బస్సుకు భారీ ప్రమాదం తప్పింది. మేడ్చల్ పట్టణంలోని చాణక్య విజన్ హై స్కూల్ బస్సు డ్రైవర్ సత్యనారాయణ నిర్లక్ష్యంతో పంట పొలాలలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో దాదాపు సుమారు 22 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలో గల చాణక్య విజన్ హై స్కూల్ కు చెందిన ఏపీ28టీఏ8641 అనే నెంబర్ గల బస్సులో దాదాపు 30 మంది విద్యార్థులతో సాయంత్రం నాలుగు గంటల సమయంలో పాఠశాల నుండి బయలుదేరి గిర్మాపూర్, రాయిలాపూర్ గ్రామాలలో కొంతమంది విద్యార్థులను దింపి బండమాదారం గ్రామానికి వెళ్తుండగా మార్గం మధ్యలో డ్రైవర్ సత్యనారాయణ నిర్లక్ష్యం వల్ల అదుపుతప్పి పక్కనే ఉన్న పంట పొలాలలోకి దూసుకువెళ్లింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 22 మంది విద్యార్థులు ఉండగా వారికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని వారి వారి పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. బస్సు డ్రైవర్ తాగి ఉన్నాడా ? లేక నిద్రమత్తులో ఉన్నాడా ? అనే అనుమానాలు కలుగగా మేడ్చల్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడంతో డ్రైవర్ సత్యనారాయణ ఎలాంటి మద్యం సేవించలేదని తెలిసింది. ఇలా ఉండగా ప్రమాదం జరిగిన సమయంలో బస్సు నడిపిస్తున్న డ్రైవర్ సత్యనారాయణ



రెగ్యులర్ కాదని రెగ్యులర్ డ్రైవర్ సెలవు పెట్టడంతో ఈ ఒక్కరోజు మాత్రమే సత్యనారాయణ బస్సు నడిపినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

**నాకు 22 సంవత్సరాల అనుభవం ఉంది : డ్రైవర్ సత్యనారాయణ**

22 సంవత్సరాల నుంచి నేను డ్రైవింగ్ చేస్తున్నాను. ఏ ఒక్క రోజు కూడా ఇలాంటి ప్రమాదం జరగలేదు. సోమవారం మధ్యాహ్న సమయంలో నేను పడుకున్నాను. విద్యార్థులను దింపే సమయం రాగానే వెంటనే నిద్రలో నుంచి లేచి బస్సు తీసుకుని వెళ్ళాను. బస్సు కండిషన్లో లేదని బస్సు స్టీరింగ్ తింపిన తిరగడం లేదని ఆ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదానికి కారణం పాఠశాల బస్సు కండిషన్లో లేదని డ్రైవర్ సత్యనారాయణ నేటి దినపత్రిక సూర్య ప్రతినిధికి తెలిపారు.

**పాఠశాల యాజమాన్యం, డ్రైవర్ పై కేసు నమోదు చేశాం : సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ**



చాణక్య విజన్ హై స్కూల్ పాఠశాల బస్సు ప్రమాదం విషయంపై రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్ విషయంలో పాఠశాల యాజమాన్యంపై, పాఠశాల బస్సు నడిపిస్తున్న డ్రైవర్ పై కేసు నమోదు చేశాం.

## ఆటోనా.. పుష్పక విమానమా....



మొదటిపేజీ తరువాయి... ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే..బాధ్యత ఎవ్వరు వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**ఆటోనా.. పుష్పక విమానమా...?**

పరిజ్ఞానవంతమైన ఉపాధ్యాయులే పుష్పక విమానంలో ఎక్కించినట్లు పరిమితికి మించి ఓ ఆటోలో విద్యార్థులను ఎక్కించి ఇంటికి పంపించారు. బ్రతుకుతెరువు కోసం ఆటో నడుపుకొని జీవించే ఆటో డ్రైవర్ ఇలా చేస్తే పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుంటే విమర్శించే ఉపాధ్యాయులే,అది ప్రమాదం అని తెలిసి కూడా కనీసం విద్యార్థులకు భద్రత ఉందా లేదా అని ఆలోచించకుండా సుమారు 17 మంది విద్యార్థులను ఒకే ఆటోలో ఎక్కించి, వెనకాల వేలాడించి వారింటికి పంపే ప్రయత్నం చేశారు. ఈ ఆటోలో ఇలా వేలాడుతూ ఇంటికి వెళ్తున్న విద్యార్థులను చూసిన వాహనదారులు,పరిసర ప్రాంతం వాళ్లు ఉపాధ్యాయులపై విమర్శలు చేశారు. మీరే ఇలా చేస్తే ఎలా అన్నట్లు వారిపై మండిపడుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడి ఇలా భద్రత లేకుండా, ఉపాధ్యాయులను ఆటోలో కుక్కిన ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజావాణికి 118 ధరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి...

జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు) సుదీర్‌లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (118) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో ప్రజా పాలన వేడుకలు సక్సెస్

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): అందరి సహకారం తో ప్రజా పాలన వేడుకలు సక్సెస్ అయ్యాయని. అందుకు గాను ప్రతి ఒక్కరికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు ఈ మేరకు సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ట త్మకంగా చేపట్టిన ప్రజా పాలన వేడుకలు ప్రజల సహకారంతో విజయవంతం గా ముగిసాయి అని అన్నారు ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమలు తాండూరు నియోజకవర్గం లో కూడా ఫుల్ సక్సెస్ కావడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమలల్లో డివిజన్, సెగ్మెంట్ స్థాయి లోని వివిధ శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించి పరిస్కారం కోసం శ్రీకారం చూడతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## షాదీఖానా నిర్మించేదెన్నడో..?

- మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ప్రభుత్వాలు
- ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్



కొడంగల్, డిసెంబరు 9 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో గల షాదీఖానా (ఉర్దూ ఘర్) శిథిలావస్థలో ఉందని, పలుమార్లు నూతన షాదీఖానా నిర్మాణం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించినా పట్టించుకోవడం లేదని ఎంఐఎం పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ. గుల్షన్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు మైనారిటీలను ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ.. హామీలు ఇవ్వడమే తప్ప వారి అభ్యున్నతి కోసం కృషి చేయడం లేదన్నారు. గత 5 నెలల క్రితం షాదీఖానా నిర్మించాలని ఎంఐఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందించగా నూతన షాదీఖానా నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. షాదీఖానా శిథిలావస్థలో ఉండటంతో పేద, మధ్య తరగతి ముస్లింలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా ఆర్.కృష్ణయ్యను ఎంపిక చేయడం అభినందనీయం

- రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన ఆర్. కృష్ణయ్యకు శుభాకాంక్షలు
- బీజేవైఎం నాయకులు అనిల్ యాదవ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): బీసీ నేత ఆర్.కృష్ణయ్యను బిజెపి పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేయడం అభినందనీయమని బీజేవైఎం నాయకులు అనిల్ యాదవ్ తెలిపారు. బిజెపి పార్టీలో చేరి పార్టీ తరపున రాజ్యసభ సభ్యునిగా నియమితులైన ఆర్.కృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా బీసీ పక్షపాతి అయిన ఆర్.కృష్ణయ్య బిజెపి పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

## శామీర్ పేటలో ఘనంగా సోనియా గాంధీ 78వ జయంతి ఉత్సవాలు



శామీర్ పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ 78వ జయంతి ఉత్సవాలు సోమవారం శామీర్ పేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.బత్తుల కిషోర్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల నాలుగున్నర కోట్ల ఆకాంక్షను నిర్వచించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన సోనియాగాంధీ పేరు తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది, అని అన్నారు.జన్మదిన వేడుకలు ప్రజా సంక్షేమం, పార్టీ ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రేరణగా నిలుస్తాయని నేతలు అభిప్రాయపడ్డారు.జయంతి ఉత్సవాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మహేందర్ యాదవ్, సాయి, నాయకులు వంగా నరసింహారెడ్డి, ఆనంద్ గౌడ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




దోమ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):టీఏస్‌యుటీఎఫ్ దోమ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల పోస్టర్‌ను మండల అధ్యక్షుడు కే వసురాం అధ్యక్షతన మండల విద్యాధికారి ఈ వెంకట్ దోమ మండల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. ఆంజనేయులు చేత పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దోమ మండల అధ్యక్షుడు వసురాం మాట్లాడుతూ... జిల్లామహాసభకు దోమ మండలం లోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె. జంగయ్య, వి. మేఘ్య,రాములు, డి.రవికుమార్, బి. మల్లేశం, ఎం రాములు, ముత్యప్ప, పి వెంకటయ్య, పాండు, రంగాచారి, శోభ, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పలు బడా రియల్ ఎస్టేట్ సంస్థలు నాలాలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు అక్రమణపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09) : పోచారం మున్సిపాలిటీ పరిధిలో పలు బడా రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రభుత్వ స్థలాలు కబ్జాచేసి, నాలాలను అక్రమించి యద్దేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులకు పిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోవడం లేదని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం పిర్యాదు చేశారు. పోచారం రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 27లో రాంకీ సంస్థ ప్రభుత్వ స్థలం కబ్జాచేసి నిర్మాణాలు చేపట్టడంతో పాటు నాలాను పూడ్చివేశారని, యంనంపేట్ పరిధిలోని సర్వే నంబర్ 123/పి,124/పి నుండి బొంత కుంట వాగువరకు ఉన్న నాలాను సదర్ రియల్ ఎస్టేట్ సంస్థ 40 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేశారని పిర్యాదులో పేర్కొన్నారు. యంనంపేట్ పరిధిలోని సర్వే నంబర్ 90లో అక్రమంగా సెల్లార్ తవ్వకాలు చేపడుతున్నారని, పార్కు స్థలాన్ని కబ్జాచేసి రోడ్డు వేశారని, అంతే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా బహుల అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని, మున్సిపాలిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పిర్యాదులు చేసిన కనీస చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.

# మా భూములు మాకు కావాలి

▶▶ ఆర్డీవో, తాహసీల్దార్ కార్యాలయాల ముందు ఆందోళన ▶▶ తాహసీల్దార్ కార్యాలయం ముందు భారీగా పోలీసు బందో బస్త్

▶▶ కోర్టులో పెండిగ్ ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని అధికారును నిలదీసిన రైతులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09): తమ భూములు తమకు కావాలని రైతులు ఆందోళన చెపట్టారు. కందుకూరు మండలం అగర్మియాగూడ, లేమూరు గ్రామానికి చెందిన రైతులు సోమవారం తాహసీల్దార్, ఆర్డీవో కార్యాల యాల ముందు ధర్నా నిర్వహించారు. రైతులను పోలీసులు కార్యాలయంలోకి వెళ్లకుండా బందోబస్త్ నిర్వహించారు. కందుకూరు మండలం లేమూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 246 లో 19-10 ఎకరాల భూమిని 1985 సంవత్సరంలో ఉస్మాన్ మొయినుద్దీన్ వద్ద అందె మైసయ్య,మఅందె మల్లయ్య, అందె జంగయ్య, కడారి అంజయ్య, కడారి లక్ష్మమ్మ లము కోనుగోలు చేశామని తెలిపారు. కౌలు దారులమని చిన్నగల్ల చిన్నగల్ల బాల్‌రాజ్ మరి కొంత మంది రైతులు తప్పుడు క్లెయిమ్‌లో ఆర్డీవో కార్యాలయంలో యాజమాన్య సర్టిఫికెట్ '38 ఈ' పొందారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ఎలాంటి విధాన్ని అనుసరించకుండా ధృవీకరించారని తెలిపారు. ఇట్టి విషయంపై 2012 సంవత్సరంలో కోర్టుకు అఫీల్‌కు వెళ్లామన్నారు. కోర్టు ఫెండింగ్‌లో ఉన్న భూమిని కందుకూరు తహసీల్దార్ కార్యాయలంలో రైతులతో ఎటువంటి విచారణ చేపట్టకుండా ఈ నెల 7న తమ పేర్లను తొలగించి తమభూములను చిన్నగల్ల బాల్‌రాజ్, చిన్నగల్ల చెన్నమ్మ, యాదయ్యల పేర్లకు 7 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేశారన్నారు. విషయం తెలియడంతో తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ కార్యాలయాలకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోట్ల విలువ చేసే తమ భూములు ఫ్యూచర్ సీటీ రోడ్డులో ఉంటే కోల్పోయి బాధలో ఉంటే అధికారులు తప్పిదంలో మా బతులకు అయోమయంలో ఉన్నాయన్నారు.

★ పొరపాటుతో జరిగింది ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి: లేమూరు 246 సర్వేనంబర్‌లో 7 ఎకరాల భూమిని బ్లాక్ లిస్టులో పెడుతామని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటాం

# చేవెళ్లలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

## -కార్తీక్‌రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) : కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకున్నామని డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల యువజన మండల అధ్యక్షులు మల్గారి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు సోమవారం చేవెళ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది విద్యార్థుల ఆత్మబలిదానాలు చూడలేక 60 ఏండ్ల తెలంగాణ చిరకాల స్వప్నం నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా ఇచ్చామన్నారు. ప్రధాని పదవిని చేపట్టే అవకాశం ఉన్నప్పటికి సోనియాగాంధీ త్యాగం చేశారని కొనియాడారు. మాజీ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల ఆశయ సాధన కోసం సోనియాగాంధీ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. సోనియాగాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని గుర్తుచేశారు. అనంతరం చేవెళ్ల మండల యువజన అధ్యక్షులుగా ఎన్నికైన మల్గారి కార్తీక్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. పార్టీని పటిష్టపర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈసందర్భంగా ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు,టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మండల ఉపాధ్యక్షులు పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, మల్లేష్, నరేందర్, నాయకులు తదితరులు ఉన్నారు.

# బాటసింగారం పండ్ల మార్కెట్‌లో మెగా వైద్య శిబిరం ప్రారంభించిన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : సోనియా గాంధీ జన్మదిన%శీ% సందర్భంగా బాటసింగారం పండ్ల మార్కెట్ లో సోమవారం మలక్ పేట యశోధ హాస్పటల్ సౌజన్యంతో ఏరగపాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ సీహెచ్. భాస్కరాచారి, డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ
ఆరు దశాబ్దాల ఆకాంక్ష, నాలుగు కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్రం సాకారం చేసిన తెలంగాణ తల్లి గా శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్రం ఎప్పటి ఋణపడి ఉంటుందన్నారు.డిసెంబర్ 9న శ్రీమతి సోనియాగాంధి జన్మదినం సందర్భంగా మలక్ పేట యశోద హాస్పటల్స్ సహకారంతో బాటసింగారం పండ్ల మార్కెట్ లో పలు రంగాలలో అనుభవమైన వైద్యులచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు...హమాలీలు,రైతులు,వర్తకులు,మార్కెట్ సిబ్బంది,పాలకవర్గం అందరూ వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఎంతో విలువైన పరీక్షలను పాలకవర్గం తరపున రైతులకు ఉచితంగా చేపించడం జరిగిందన్నారు .సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్ర%శీ% ఏర్పడిందని వారికి మనం అంతా ఋణపడి ఉంటామని అన్నారు. అమరుల త్యాగాలను చూసి చలించి అప్పటి %ఖూూ% కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి తెలంగాణ కలను సాకారం చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం గడిచిన సందర్భంగా రైతులకు అనేక రకాల ప్రోత్సాహకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కిందన్నారు.
ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ %జష్ట్ర%,బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు, రఘుపతి రెడ్డి అంజయ్య, గణేష్ నాయక్, వెంకట్ గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, యశోద డాక్టర్లు %�ణతీ%,అరవింద్, %ణతీ%,మౌనిక, %ణతీ%,ఉమాదేవి, %ణతీ%,సూర్య, వాసు కిరణ్, శ్రీధర్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నదానం...



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 9)ః మణికొండ మున్సిపల్‌లోని మనికొండ క్వార్టర్స్ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఓబిసి మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. శివకుమార్ జన్మదినం సంద ర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీర ప్ప, మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కేశవచారి, రాజేష్ వెంకటచారి, శివరాంరెడ్డి, ఓబిసి మున్సిపల్ అధ్యక్షులు శంకర్, మనోజ్, జ్ఞానేశ్వర్, దివ్యజ్యోతి యోజన సంఘం అధ్యక్షులు ఏ.నరేష్, మహేశ్వర్, మహేష్, మల్లేష్ గురుస్వామి, గురుస్వామి భాస్కర్‌రెడ్డి, గురుస్వామి ప్రేమ్‌గౌడ్, కిరణ్‌స్వామి, స్వాములు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

★ బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నల్ల ప్రభాకర్



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అద్యక్షుడు నల్ల ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నోముల గ్రామంలోసోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో మోసపూరితమైన వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా.. విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. గురుకులాల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకులాల్లో 34 మంది విద్యార్థులు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, దగాపాలన అని ధ్వజమెత్తారు.

# ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్ష విజయ్ దివాస్

## రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిందని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.దీక్షా -దీవాస్ కార్యక్రమంలో భాగంగా
సోమవారం రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ భగవతిగూడలోని సెంట్ ఆల్ఫాన్సా అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27-2001న గులాబీ జెండాను ఎగరవేసి మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మహనీయుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన 9/12/2009 రోజును రాష్ట్ర చరిత్రలో దీక్ష విజయ్ దివాసుగా నిలిచిపోయిన శుభదినమన్నారు.కాంగ్రెస్‌కు తెలంగాణలో ఎందుకు అధికారం ఇచ్చామని ప్రజలు బాధపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించే ఆలోచన లేదని,నిర్బంధం, నియంతృత్వంపైనే ఎక్కువ శ్రద్ధ ఉన్నదని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ళ పాలనలో రామరాజ్య పరిపాలన కొనసాగింది ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ప్రీతం రాజ్ కావేలి గూడెం గిరిబాబు దేవదాస్ నరేష్ ముదిరాజ్ నరేందర్ రెడ్డి గౌతమ్ సుల్తానా యశోదమ్మ, శీను వెంకటేష్ శివ కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# కుల్కచర్లలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ మాట్లాడుతూ...నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని తమ పార్టీని ఫణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీదే అని కొనియాడారు. తల్లి సోనియమ్మ కృషితోనే అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా నాయకులు ఎం.రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి సిహెచ్.ఆనందం, తుప్పలి. వెంకటేశం, తమ్మలి. రామచంద్రయ్య, బాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఈ. శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు సి.జంగయ్య ,పి.బాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, నర్సయ్య, బొంరెడ్డి పల్లి మొగులయ్య, బి. శ్రీనివాస్, నాగేష్, భరత్ రెడ్డి, కృష్ణయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మాజీ జడ్పీటీసీ అనిత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం శామీర్ పేటలో మాజీ జడ్పీటిసి మహంకాళి అనిత లాలయ్య పుట్టినరోజు సందర్భంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో మమేకం కావడం ద్వారా సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుండాలి. అలా చేసినప్పుడు పదవులు తమంతట అవే రావటమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని కూడా పొందుతారు. మహంకాళి అనిత లాలయ్య నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులను పొందాలని కోరుకుంటున్నాను, అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహంకాళి లాలయ్య, వంగ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా పాల్గొన్న వారు మహంకాళి అనితకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో
# టీఎస్ యుటిఎఫ్ ఎనలేని కృషి

- మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్
- జిల్లా మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ




జిల్లా మహాసభ గోడపత్రిక విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న సేవలు ఎనలేనివని కుల్కచర్ల మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ పేర్కొన్నారు. ఈనెల 14నా జరిగే జిల్లా మహాసభల గోడపత్రికను సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు వి. రమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి రాములు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా మహాసభలకు మండలం నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రమేష్, మండల ప్రధానకార్యదర్శి వెంకటేష్, మండల సీనియర్ నాయకులు చందర్, శంకర్, అజ్మాత్, శీనయ్య, క్రిష్ణయ్య, మహేష్, శివప్రసాద్, వెంకటయ్య, నర్సిములు,మల్లేష్, బంగారు బాబు, శేఖర్ రెడ్డి, ప్రవీణ్, కవిత, అయేషా, రాంరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు అంజిలయ్య, పెంటయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూడూర్ ప్రాథమిక కేంద్రం నూతన డాక్టర్గా దేవిక



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందిస్తానని డాక్టర్ దేవిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన డాక్టర్ గా విధులు చేపట్టారు గతంలో హైదరాబాద్ లోని తార్నాక సికింద్రాబాద్ బస్తీ దవాఖానులు విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం బస్తీ దవాఖానాలలో ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ అందులో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తానని తెలిపారు ఎందుకు అందరు సహకరించాలని కోరారు.

# సీఎం కప్ క్రీడా టోర్నమెంటును క్రీడాకారుల సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో రామకృష్ణ నాయక్



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః ఈనెల 11 నుండి 12 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా టోర్నమెంటును అర్హత కలిగిన క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. సోమవారం సీఎం కప్ క్రీడా టోర్నమెంటుకు సంబంధించిన క్రీడా ప్రాంగణాన్ని తహసిల్దార్ మురళీధర్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హత కలిగిన క్రీడాకారులు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శుల ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 16 నుండి 19 వరకు జరిగే జిల్లాస్థాయి క్రీడలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సాంకేతిక కారణాల వల్ల మేసర్స్ నరసింహ కాటన్ మిల్ బంద్

- జిల్లా మార్కెటింగ్ అధికారి సరంగపాని



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (డిసెంబర్ 09)ః నేటి నుండి మెసర్స్ నరసింహ కాటన్ మిల్ రంగంపల్లి పరిగి నందు సాంకేతిక కారణాల వలన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిపివేయడమైనది కావున రైతు సోదరులు తమ సమీప ఇతర పత్తి మిల్లులలో తమ పత్తిని విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సరంగ పాని ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్హులైన నిరుపేదలను ప్రభుత్వం అండగా నిలువాలి

- పేదలకు ఉచిత వైద్యం, విద్య, ఉపాధి అందించాలి
- మేడిపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు




మేడిపల్లి తహసీల్ కార్యాలయం ముందు డిఎస్పీ రిలే నిరాహార దీక్షలు.

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఉచిత విద్యా, వైద్యం అందించడంతో పాటు ఇళ్లు, ఉపాధి అవకాశాలను కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కన్వీనర్ పారునంది ఓంకార్ మాట్లాడుతూ... ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ పిలుపు మేరకు రిలే దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఉచిత విద్య. వైద్యం. భూమి. ఇళ్లుతో పాటు ఉపాధి అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వనిదేనని అన్నారు. జనాభాలో 90 శాతం ఉన్న బీసీ. ఎస్సీ, ఎస్టీలు ఆర్థిక అసమానతలు తొలగిపోయి సామాజికంగా బలపడతారన్నారు. ఐదు డిమాండ్లను సామాన్యులకు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మేడిపల్లి మండల కో కన్వీనర్ ఆడాల కుమార్. మండల సభ్యులు కళ్ళేపల్లి మోహన్, మేడ్చల్ జిల్లా కొ కన్వీనర్ శివ కుమార్.మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## గేజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా మల్లేశం




నియమాక పత్రం అందుకుంటున్న అధికారి ఎన్. మల్లేశం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (డిసెంబర్ 09)ః వికారాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం నందు జరిగిన తెలంగాణ గేజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్య వర్గం ఎన్నికలు రాష్ట్ర తెలంగాణ గేజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహ అధ్యక్షులు శ్యామ్ ఆధ్వర్యంలో జరిగాయి . ఈ ఎన్నికలలో గేజిటెడ్ అధికారుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా డిఎస్సిడిఓ ఎన్ మల్లేశం, ప్రధానకార్యదర్శిగా డిఎచ్ఎస్ఓ ఎం ఏ సత్తర్ ఎనికైనట్టు సంఘం ఎన్నికల అధికారి శ్రీ రామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గేజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు కోటాజి, దీపా రెడ్డి, సీరిష, రామ రావు మరియు జిల్లా అధికారులు కమలాకర్ రెడ్డి, కృష్ణవేణి, జ్ఞానేశ్వర్,ఉపేందర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్యను సన్మానం



జంగయ్యను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)కుల్కచర్ల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా చింతకాయల జంగయ్య ను శాలువతో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పరిగి బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల అధ్యక్షుడు బిఎస్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ , సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, బాబు, మొగులయ్య, నగేష్, జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల హాస్టల్‌లో విద్యార్థినికి ప్రమాదం

## ▶▶ ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన ఘటన

## ▶▶ మెరుగైన వైద్యం అందించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (డిసెంబరు09): షాద్‌నగర్ పట్టణంలోని హాజిపల్లి రోడ్ సమీపంలో గల గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహంలో ప్రమాదానికి గురై విద్యార్థిని తీవ్రగాయాల పాలైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. చౌదరిగూడ మండలం ముష్టిపల్లి తాండాకు చెందిన పూజ గిరిజన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో ఉంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతుంది. కాగా గత శుక్రవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు విద్యార్థిని పూజ వసతి గృహం పైనుండి కింద పడి ప్రమాదానికి గురైందని తోటి విద్యార్థులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన విషయాన్ని విదాయర్థుల తల్లి తండ్రులకు సమాచారం ఇవ్వడంతో స్థానికంగా ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. ఈ ప్రమాదంలో విద్యార్థినికి రెండు కాళ్ళు , వెన్నుముక విరిగిందని , సర్జరీకి దాదాపుగా 8 లక్షల రూపాయల వరకు ఖర్చవుతందని వైద్యులు తెలపడంతో ఆ పేద విద్యార్థి తల్లితండ్రులు ఏం చేయాలో తెలియక తమ కూతురిని ఉస్మానియ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ ఇంచార్జ్ ఆకాశ్ నాయక్ గాయ పడిన విద్యార్థినిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకాష్ నాయక్ మాట్లాడుతూ వసతి గృహంలో పని చేసే వార్డెన్‌ల నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థిని పూజ ప్రమాదానికి గురైందని, ఆమెకు మెరుగైన వైద్యం అందించి ఆ పేద తల్లితండ్రులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

## ★మల్లాపూర్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలో కేఎల్ఆర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ మాట ఇస్తే తప్పరని, అందుకు నిదర్శనమే తెలంగాణ ఏర్పాటని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ చౌరస్తాలో సోమవారం పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో ముఖ్యఅతిథిగా కేఎల్ఆర్ పాల్గొని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలకు కట్టుబడి ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలు గర్వించేదగ్గ నేడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల



అనిత రెడ్డి, పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పుట్టగల జగన్, సత్యనారాయణ, ఆంజనేయులు, ఢిల్లీ శ్రీధర్, అహ్మద్ భామ్, సీనియర్ నాయకులు యూసుఫ్ పటేల్, మాజీ ఎంపిటీసీ జంగయ్య, గిరి నాయక్, వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆచన శ్రీనివాస్, కృష్ణ, భూపాల్ రెడ్డి, హలీం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

### ★కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజరన్‌న్యూస్ ( డిసెంబర్ 09): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో అర్హులైన పేదకుంటుంబాలను గుర్తించి అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే కార్యక్రమాన్ని సోమవారం పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్‌తో కలిసి అర్హులను గుర్తించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి. అఫ్జల్ బేగ్, గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, మాధవరెడ్డి, దర్శన్, సంజీవరెడ్డి, భాస్కర్, ఎండి. సద్దాం, వంగూరి నర్సింహ, మహేందర్, ఎండి. రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లోని కిస్మత్‌పూర్‌లో ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని పని చేయడం జరుగుతుందని నూతన కమిటీ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు ముదిరాజ్ అన్నారు. సోమవారం కిస్మత్‌పూర్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీని ముద్రా సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులు వీరుడు ముదిరాజ్, అసోసియేటెడ్ అధ్యక్షులు సిరిమల నారాయణ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు మన్నే దశరథ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా మన్నె మాణిక్ రావు, మన్నె రవీంద్ర ముదిరాజ్, భజంగరావు ముదిరాజ్, సి. నరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మన్నె నవీన్ ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి పోతురాజు మధుసూదన్ ముదిరాజ్, సి. బాబు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నీరుడు సర్వేష్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దొంతుల మల్లేష్ ముదిరాజ్, చిరుముల శ్రీశైలం ముదిరాజ్, కోశాదికారిగా చిలుముల రవీందర్ ముదిరాజ్, సలహాదారులుగా నీరుడు శేఖర్ ముదిరాజ్, మన్నె సురేష ముదిరాజ్, ఏ. కుమార్ ముదిరాజ్, నీరుడు బాలరాజు ముదిరాజ్, అమీర్‌గూడెం నర్సింగ్‌రావు ముదిరాజ్, మన్నె చిరంజీవి ముదిరాజ్, మన్నె మహేందర్ ముదిరాజ్, దొంతుల దుర్గా ప్రసాద్ ముదిరాజ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. కిస్మత్‌పూర్‌లో ఉన్న ముదిరాజ్ సోదరులకు అండగా ఉంటామన్నారు. వారి సంక్షేమం, సమస్యల పరిష్కారానికి పనిచేస్తామని స్పష్టం చేశారు.

## సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు




కేశంపేట్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 9): మండల కేంద్రంలో ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ 78 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ం , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి , కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గూడ వీరేశం, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, అనసూయమ్మ, కోడూరు రాములు, భాస్కర్ గౌడ్, అమీర్, వై గిరి యాదవ్, కర్ణాకర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, బాలాజీ, ఎస్. ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై వినతి పత్రం..



మణికొండ, మేజర్ న్యూస్(డిసెంబర్ 9)ః పలు సమస్యలపై మణికొండ మున్సిపల్‌లోని వార్డు కౌన్సిలర్ వందనా నగేష్ ఆద్వర్యంలో వార్డులో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీటి ముంపుకు గురి అవుతున్న హుడాకాలనీ ఎమ్ఐజి నివాస గృహ సముదాయంలో శ్రీజ ఫుడ్ వద్ద, వైఎస్ఆర్ చర్చి ఎదురుగా రైన్ వాటర్ మరియు డ్రైయిన్ వాటర్ చాంబర్స్ నిర్మించాలని అన్నారు. సర్దార్‌పటేల్ పార్కు ముందు ఒకటి స్పీడ్ బే కర్స్ ఏర్పాటుచేయాలని, మరియు ఓపెన్‌జిమ్ మాట్ మార్చాలనిపలు సమస్యలపై వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో తనాషా నగర్ వెల్పేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈరన్న, ఉపాధ్యక్షులు వాహిద్ ఖాన్, కోశాధికారి వెంకటేశ్వరరావు, కార్యనిర్వహణ కార్యదర్శి పి.ఎస్.ఎస్. మూర్తి, సినియర్ సిటిజన్స్ వెల్పేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ ప్రధాన కార్యదర్శి తిప్పరాజు రమేష్‌బాబు, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, కోశాధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లపై పోలీసుల దాడి అమానుషం

### ★ బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కోఠి డిఎంహెచ్ఎస్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లపై పోలీసుల దాడి అమానుషమని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతూ, మరో వైపు గ్రామాల్లో విశిష్ట సేవలందిస్తున్న ఆశా తల్లులపై పోలీసులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఆ హామీని అమలు చేయాలంటూ ఆశా అక్కా చెల్లెళ్లు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులతో ఇష్టారీతిన కొట్టించడం దుర్మార్గం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు సేవలందించే ఆశా వర్కర్లకు నిరసన తెలిపే హక్కు లేదా? తమ సమస్యలు పరిష్కరించాలని అడిగే స్వేచ్ఛ లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీని నెరవేర్చమంటే ఆశాలపై పోలీసులను ఉసిగొల్పి కర్కశంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు.

## ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌కు సన్మానం

### -15న ఢిల్లీలో అవార్డు అందుకోనున్న శ్రీనివాస్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కేసారం శ్రీనివాస్ ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉత్తమ సర్పంచ్‌గా శ్రీనివాస్ ఎన్నికకావడంతో సాహిత్య అకాడమీ ఫౌండర్ అధ్యక్షులు రాధాకృష్ణ శ్రీనివాస్‌ను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికైన మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ మాట్లాడుతూ.... గ్రామాభివృద్ధికి గ్రామస్థుల సహకారం అందించారని, గ్రామస్థుల సహకారంతోనే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఉత్తమ సర్పంచ్‌గా ఎన్నికకావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తను చేసిన అభివృద్ధిని చూసి సాహిత్య అకాడమీ అభినందించిందన్నారు. ఈనెల 15వ తేదిన ఢిల్లీలో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకుంటున్నట్లు తెలిపారు.

# మాజీ సర్పంచ్‌లను అడ్డుకున్న పోలీస్‌లు




దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09)ః సర్పంచుల పెండింగ్ బిల్లులకోసం సోమవారం చలో అసెంబ్లీ వెళ్తున్న సర్పంచులను అడ్డుకోవడం దారుణం అని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధికి వెచ్చించిన నిధులను చెల్లించాకే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక మంది మాజీ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి వివిధ పనులకు ఖర్చు చేసిన నిధులను వాయిదాల ప్రకారం అయినా చెల్లించాలని హై కోర్ట్ స్పష్టం చేసిన కూడా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. బడా కాంట్రాక్టర్ లకు కమిషన్‌ల మీద వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లెస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలో పన్నెండు వేలకు పైగా ఉన్న సర్పంచులకు దాదాపుగా పదిహేను వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించడంలో ఎందుకంత నిర్లక్ష్యం అని రాజిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సర్పంచులను కడుపులో పెట్టి చూసుకుంటాం అన్నాడు. ఇప్పుడు అర్థం కాకా ఆందోళన బాట పట్టాల్సి వస్తుందనీ రాజిరెడ్డి అన్నారు.

**ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వంః కె రాజిరెడ్డి**



.తెలంగాణ తల్లి చేతిలో రాష్ట్ర సముస్కృతికి చిహ్నంగా ఉన్న బతుకమ్మను తొలగించడం సర్వమతాల సహజీవనానికి గుర్తుగా ఉన్నా కాకతీయ తోరణం సామరస్యానికి ప్రతీకగా ఉన్న చార్మినార్ పాల పిట్టా జమ్మి చెట్టు లాంటివి తొలగించడం చూస్తే తెలంగాణ ప్రమాదంలో పడబోతుతుందేమో అని కవులు సాహిత్య వేత్తలు మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంలో కళ లేదాన్నారు.

# త్యాగానికి మారుపేరు సోనియాగాంధీ

● మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు యాదవ్



సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః త్యాగానికి మారుపేరు సోనియా గాంధీ అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు. సోమవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మూడు చింతల పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహులు యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహనీయురాలు సోనియా గాంధీ. ప్రధానిగా అవకాశం వచ్చినా త్యాగం చేసి, ప్రజా సంక్షేమం కోసం ఆమె ఎంతో గొప్ప దార్శనికత చూపించారు. తెలంగాణ ప్రజల హృదయాలలో ఆమె చిరస్థాయిగా నిలిచే పేరు, అని ప్రశంసించారు.జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు సోనియా గాంధీ సేవలను స్మరించుకుంటూ, ఆమె ఆశయాలకు కట్టుబడి ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మాజీ సర్పంచులు దోసకాయల వెంకటేష్, బాల నరసింహ, కొల్తూరు మాజీ ఎంపీటీసీ అనంతరెడ్డి, మూడు చింతలపల్లి మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణరెడ్డి, సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, నేమూరి విష్ణు గౌడ్, వంగ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై.. బెల్ట్‌లు అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09)ః దోమ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల తిమ్మాయిపల్లి నందు విద్యార్థులకు టై, బెల్టులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్ బాబు, మండల విద్యాధికారి వెంకట్ చేతుల మీదుగా విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ... విద్యార్థులకు టై, బెల్ట్ అందజేసిన గ్రామానికి చెందిన మాల్గస్ రవిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి ఎప్పుడు గ్రామానికి చెందిన యువకులు ముందుండాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ ప్రాథమిక విద్య అనేది పునాది లాంటి కావున ప్రాథమిక విద్యను చక్కగా అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. చిన్నతనంలో గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిములు, పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి సూచించారు. టై బెల్ట్ లను ప్రధానం చేసిన రవికి పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రవి, మహేష్, మల్లేష్, ఎల్లప్ప, రాములమ్మ, పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప సన్నిదాన పూజ మహోత్సవం

● ప్రత్యేక పూజలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



అయ్యప్పస్వామికి గందాభిషేకం చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని శ్రీరామాంజనేయ స్వామి ఆలయంలో విజయ్ గురుస్వామి సన్నిదానంలో సోమవారం అయ్యప్ప స్వామి సన్నిదానపూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో బీజేపీ మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జీ, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్దలతో గణపతి పూజతో మొదలై సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామి అభిషేకం నేత్ర పరువంగా సాగుతూ పదినెట్టంబడి పూజా చేస్తూ, ప్రత్యేకంగా భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలతో అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. అనంతరం కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ విజయ్‌కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో గొబ్బిరి మన్యం ఆదర్శ రియల్ వారు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ మహోత్సవంలో ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, మాజీ ప్రజాప్రతినిధులు పర్నాటి బాబు, దయ్యాల అంజనేయులు, కట్ట నాగేష్, నాయకులు భైనగారి సత్యనారాయణ, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి.

# దుకాణాల ముందు ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత

● జేసీబీ డ్రైవర్‌ను కిందకు లాగేసిన కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి




మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9) : మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని మార్కెట్ దారిలో దుకాణాల ముందు ఏర్పాటు చేసిన చిన్న చిన్న ఆక్రమణలను సోమవారం తొలగించే సమయంలో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. పురపాలక సిబ్బందిని సంబంధిత వ్యాపారులు అడ్డుకొని వాగ్వాదానికి దిగారు. దీంతో స్థానిక కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి జేసీబీ డ్రైవర్‌ను లాగడంతో కింద పడిపోయాడు. మర్రి శ్రీనివాస్ రెడ్డి కాంప్లెక్స్ ముందు సైతం ఆక్రమణలు తొలగించారు. కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, చిరు వ్యాపారులు అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ పురపాలక శాఖ సిబ్బంది కూల్చివేతలు ఆపలేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి తుమ్మచెరువు వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులు చేస్తున్నందున ఆ దారిని మూసివేసి ట్రాఫిక్ కు ఇబ్బంది కాకుండా ఈ ఆక్రమణలు తొలగిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

● డిఆర్ఓ హరిప్రియ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మొత్తం 76 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకమైన వేదిక అని అన్నారు. ప్రజలు అందించిన వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ వాటిని ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని సూచించారు.ప్రతి అధికారికి ఇది నైతిక బాధ్యత. ప్రజల అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలి, అని డీఆర్వో హరిప్రియ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబందిత వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీఆర్వో హరిప్రియ దృశ్యం

# ఆర్‌ఎంపీలు కేవలం ఫస్ట్ ఎయిడ్ సేవలకే పరిమితం కావాలి

- ఫస్ట్ ఎయిడ్ క్లినిక్స్ అనే బోర్డులు తప్పనిసరిగా అమర్చాలి
- నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- డిఎం హెచ్వో డాక్టర్ టి.రఘునాథ స్వామి హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ ఎచ్ఓ రాఘునాథ స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి జిల్లా గ్రామీణ వైద్య ప్రాక్టిషనర్ (ఆర్‌ఎంపీ)ల సమావేశాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌ఎంపీల కార్యకలాపాలపై కఠిన నిబంధనలను అమలు చేయడం, ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడం అంశాలను ప్రాధాన్యంగా చర్చించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథ స్వామి మాట్లాడుతూ,ఆర్ ఎంపీలు కేవలం ఫస్ట్ ఎయిడ్ సేవలకే పరిమితం కావాలి. యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, నొప్పి నివారణ మందులు ఇవ్వడం కఠినంగా నిషేధించబడింది.ఆర్‌ఎంపీ లు 'డాక్టర్' (ఆట.) అనే పదాన్ని వాడకూడదు. క్లినిక్స్‌పై 'ఫస్ట్ ఎయిడ్ క్లినిక్స్' అనే బోర్డులు తప్పనిసరిగా అమర్చాలి, అని స్పష్టం చేశారు.

**చట్ట ఉల్లంఘనపై హెచ్చరికలు:**

డాక్టర్ రఘునాథ్ స్వామి పేర్కొన్నట్లుగా, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, 2010 ప్రకారం అనుమతులు లేకుండా క్లినిక్స్ నిర్వహించడం నేరమని తెలిపారు. (పిసిపిఎన్‌డిటి) చట్టం, 1994 ప్రకారం అనధికార వైద్య సేవలు అందించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే నకిలీ వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిని శిక్షించేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**తనిఖీలు మరియు క్లినిక్స్ మూసివేత:**

జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసి), తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టిజిఎంసి) నిర్వహించే తనిఖీల్లో ఆర్‌ఎంపీ లు పూర్తిగా సహకరించకపోతే వారి క్లినిక్స్ మూసివేయబడతాయని తెలిపారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడేవారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజల ఆరోగ్యంపై రక్షణః**

ప్రజల ప్రాణాలను కాపాడటం, వైద్యరంగంలో క్రమశిక్షణను తీసుకురావడం మా మొదటి కర్తవ్యంగా చూస్తున్నాం. నిబంధనలు పాటించే వారికి మా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవు, అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి పేర్కొన్నారు.



# పదవుల కోసం కాదు ప్రజల కోసం పనిచేసిన సోనియాగాంధీ

- కొందుర్గులో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు
- షాద్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్



కొందుర్గులో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 09 ) : పదవుల కోసం కాదు కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేసిన సోనియాగాంధీ అని షాద్‌నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్ అన్నారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలో సోనియాగాంధీ 78వ జన్మదినం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి, పండ్లు పేదప్రజలకు పంచిపెట్టారు. అనంతరం మహమ్మద్ ఇబ్రహిం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆమేకు ఎల్లప్పుడు ఋణపడి ఉంటారని సోనియాగాంధీ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ళు జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయంలోనే దేశ అభివృద్ధి సాద్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, గోవర్ధన్‌గౌడ్, గోపాల్, కృష్ణ, బ్యాగరి రవి, నర్సింహులు, వేణు, శ్రీనివాస్ రెడ్డి, ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.

# మా ఎమ్మెల్యేపై ఇన్ని కుట్రలా...!

- అసభ్యంగా మాట్లాడిన వెలమలపై కేసులు నమోదు చేయాలి
- కాంగ్రెస్ దళిత సంఘాల నాయకుల డిమాండ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబరు09): అభివృద్ధిలో అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై ఇన్ని కుట్రలు చేస్తారా.. బడుగు బలహీన వర్గాల నాయకుడిని టార్గెట్ చేసి రాజకీయ లాభం పొందాలనుకున్న వారకి తగిన బుద్ధి చెపుతామని కాంగ్రెస్ పార్టీ అనుభంద సంఘాల దళిత నేతలు మండి పడ్డారు. సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పదేళ్ళ కాలంలో అధికారం చేతిలో పెట్టుకుని కేసిఆర్, కేటిఆర్, హరీష్‌రావులు ప్రజలను, పోలీసులను, జర్నలిస్టులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడినపుడు వారిపై ఎందుకు కేసులు నమోదు చేయలేదు అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ హయాంలో బీసి, ఎస్సి,ఎస్టీలపై అక్రమ కేసులు బనాయించి చిత్ర హింసలు పెట్టారని, అదికారం కోల్పోయి ఏడాది గడచిందో లేదో కాంగ్రెస్ నాయకులే లక్ష్యంగా కుట్ర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై వెలమలు చేస్తున్న ఆరోపణలు రాజజకీయ కుట్రలో భాగమేనన్నారు. ఇలాంటి దురహంకార రాజకీయాలను తిప్పికొట్టేందుకు అన్ని వర్గాల వారు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. కేసిఆర్ ఆరాచక పాలన విషయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే వ్యాఖ్యలను ముందు, వెనకా తొలగించి వైరల్ చేసి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. ప్రజాప్రతినిదిని పట్టుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వ్యక్తులపై, అతడిని ప్రోత్సహించిన వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అండగా దళిత సంఘాలు, బీసి సంఘాలతో పాటు ప్రజల అభిమానం ఉందనే విషయాన్ని మరచి కొందరు చేస్తున్న పనులకు తగిన శాస్తి జరిగి తీరుతుందన్నారు. మరోసారి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై అవాకులు చవాకులు మాట్లాడితే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ తాలుకా నేతలు కర్రోళ్ల సురేందర్, మార్కెట్ కమిటీ డైరక్టర్ మల్లేష్, నాయకులు జాంగారి రవి, ఎర్రోళ్ల జగన్, నాగి సాయిలు, సింగపాగ అనిల్ కుమార్, అంతయ్య, స్వామి, జాంగారి జంగయ్య, ప్రభు, కృష్ణ, దాసరి వెంకటయ్య, యోగి, కృష్ణయ్య, శివగల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ నుంచి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు తరలివెళ్లిన మహిళలు

- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన కమిషనర్ శరత్ చంద్ర



తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బండ్లగూడ జాగీర మున్సిపల్ కార్పోరేషన్ నుంచి సుమారు వెయ్యి మంది మహిళలు తరలివెళ్లారు. ఈ మేరకు బీజేఎంసీ నుంచి 20 బస్సులను కార్పోరేషన్ నుంచి తరలించారు. అందులో భాగంగా కార్పోరేషన్ శరత్ చంద్ర జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బీజేఎంసీ నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివెళ్లారన్నారు. ఈ మేరకు 20 బస్సులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దారుణం.. బండరాయితో మోది
# భర్తను హత్య చేసిన భార్య



మృతి చెందిన ఖాజా

యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): మండలం పరిధిలోని తాండూరు ఇందిరమ్మ కాలనీలో నిత్యం మద్యం సేవించి వచ్చి వేధిస్తున్న భర్తను భార్య హతమార్చింది. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి వికారాబాద్ జిల్లా యాలాల మండలం కొకట్ తాండూరు ఇందిరమ్మ కాలనీలో జరిగింది. ఇందిరమ్మ కాలనీకి చెందిన మమ్మద్ ఖాజా(31) ను భార్య అర్షియా బేగం నిన్న రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బండరాయితో తలపై మోది హత్య చేసింది. మమ్మద్ ఖాజా తన ఇంట్లోనే నిద్రిస్తుండగా ఈ దారుణానికి పాల్పడింది.మమ్మద్ ఖాజా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న యాలాల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం యాలాల పోలీస్ స్టేషన్లో లొంగిపోయింద తెలిపారు.

# కన్నకొడుకుపై కత్తితో దాడి చేసిన కసాయి తండ్రి

- కత్తితో గాయపరచగా అరుపులు కేకలు వేసిన బాలుడు
- గ్రామస్తులు అడ్డుకోవడంతో ప్రాణాలతో బయటపడిన బాలుడు
- అడ్డుకున్నందుకు మరో వ్యక్తిపై దాడి చేసిన నిందితుడు
- అరెస్టు చేసిన కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):కన్న కొడుకునే హతమార్చేందుకు ఒకసాయి తండ్రి పన్నాగం పన్నిన సంఘటన కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. కరెంటు ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మల్కెడ్ హనుమంతు అనే వ్యక్తి ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో తన కుమారుడు అరవిందుపై కత్తితో దాడిచేసి హత్య చేసేందుకు ప్రయత్నించాడు. బాలుడు పై కత్తితో ఇష్టం వచ్చినట్లు గాయపరచడం మూలంగా అట్టి బాధ భరించలేని బాలుడు తండ్రి నుండి తప్పించుకునేందుకు అరుపులు కేకలు వేయడంతో గ్రామానికి చెందిన కొందరు అక్కడికి చేరుకోగా మల్కెడ్ హనుమంతు తన కుమారుడిని చంపేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించిన గ్రామస్తులు బాలుడిని విడిపించినట్లు చెప్పారు.బాలుడి విడిపించారనే కోపంతో హనుమంతు గ్రామానికి చెందిన అశోక్ పై దాడికి దిగినట్లు చెప్పారు. దీంతో గాయపడిన అశోక్ కరణ్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. భర్త హనుమంతుతో గొడవపడి బాధ భరించలేక భార్య బంధువుల ఇంటికి వెళ్లడంతో తన వద్ద ఉన్న కొడుకు అరవిందును చంపితేనే తన భార్య తిరిగి ఇంటికి



బాలుడిపై కత్తిపోట్లు

వస్తుందనే ఉద్దేశంతో ఇంట్లో ఉన్న ఓ చాకుతో కన్న కుమారుడు అరవింద్ చేతులు,మెడ పైన కత్తితో గాయపర్చడంతో ఆ బాలుడు చేసిన అరుపులు విని గ్రామస్తులు వచ్చి తండ్రి నుంచి విడిపించారు. ప్రయత్నంలో అశోక్ అనే వ్యక్తిపై కూడా దాడి చేశాడని ఎస్సై వివరించారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.




పోలీస్‌ల అదుపులో తండ్రి హనుమంతు

# డాక్టర్ శ్రీదేవి ఉత్తమ కార్యక్రమాధికారి పురస్కారం అందుకోవడం మేడ్చల్ జిల్లాకే గర్వకారణం

● ఉత్తమ కార్యక్రమాధికారి పురస్కారంతో వైద్య సేవలకు గౌరవం ● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘు నాథ స్వామి



డా. శ్రీదేవిని సన్మానిస్తున్న డిఎం అండ్ ఎచ్ఓ రఘునాథ స్వామి, అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః రాష్ట్ర టి.బి. శిక్షణ మరియు ప్రదర్శన కేంద్రం, ఎర్రగడ్డలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ కార్యక్రమాధికారి పురస్కారం అందుకున్న డాక్టర్ శ్రీదేవి (జిల్లా కార్యక్రమాధికారి – జాతీయ ట్యూబర్కులోసిస్ నిర్మూలన కార్యక్రమం మరియు జాతీయ వెక్టర్ బోర్న్ వ్యాధుల నియంత్రణ కార్యక్రమం) ను మెడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి అభినందించి సత్కరించారు.కలెక్టరేట్‌లోని సిద్ధార్థ వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘునాథ్ స్వామి మాట్లాడుతూ, ఇది మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ విభాగానికి గర్వకారణమైన క్షణం. మా జిల్లా రాష్ట్రంలో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి. ఇలాంటి పురస్కారాలు ఇతర అధికారులకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలి, అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మావతి (జిల్లా కార్యక్రమాధికారి – టి.డి. మినీ హబ్‌లు), డాక్టర్ సరస్వతి (జిల్లా టీకా కార్యక్రమాధికారి), డాక్టర్ చంద్రకళ (జిల్లా కార్యక్రమాధికారి – పిసిపిఎన్డిటి), డాక్టర్ కౌశిక్ (జిల్లా కార్యక్రమాధికారి – ఎన్సీడీ), డాక్టర్ వెంకట్ నరేశ్ (సహాయ కార్యక్రమాధికారి), మంజుల రెడ్డి (జిల్లా కార్యక్రమాధికారి – ఎన్ హెచ్ ఎం) తదితరులు పాల్గొని డాక్టర్ శ్రీదేవి ని అభినందించారు.

# నేటి నుంచి సమ్మెలోకి సమగ్ర శిక్షా ఉద్యోగులు

## మేడ్చల్ డీ.ఈ.వోకి వినతిపత్రం అందజేత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09)ః సమగ్ర శిక్ష విభాగం ఉద్యోగులు డిసెంబర్ 10 నుంచి సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా, ఉద్యోగులు సోమవారం డీ.ఈ.వో ఐ. విజయ కుమారిని కలిసి సమ్మె నోటీస్‌ను అందజేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మీడియాతో మాట్లాడుతూ, ఈ సమ్మెలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది, మండల విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది, క్లస్టర్ పాఠశాలల సిబ్బంది, మరియు ఉన్నత పాఠశాలల ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పాల్గొంటున్నారని తెలిపారు.టెక్నికల్ పనులకు ఆటంకం:ఈ సమ్మెతో టెక్నికల్ ఆన్‌లైన్ పనులు, యూడైస్, ఏ.ఏ.పి.ఏ.ఆర్, ఎం.డి.ఎం బిల్స్ వంటి కార్యక్రమాలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది.రెగ్యులరైజేషన్ డిమాండ్:ఉద్యోగులు తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, ఆ వరకు పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలు చెల్లిస్తూ తమతో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం....

సమాన పనికి సమాన వేత నం సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం వెంటనే



అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు పెరుగుతున్న నిత్యావసరాలను భరించలేక పోతున్నాయి. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని తమ సమస్యల ను పరిష్కరించాలి, అని ఉద్యోగులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్షా సమ్మెపై ప్రభావం:ఈ సమ్మె విద్యా శాఖా కార్యక్రమాలను నిలిచిపోయేలా చేసే అవకాశం ఉండడంతో, దీనిపై విద్యా శాఖ త్వరగా స్పందించాలని వారు కోరుతున్నారు.

# లగచర్ల ఘటన.. ముగిసిన పట్నం నరేందర్‌రెడ్డి విచారణ

## కొడంగల్ కోర్టులో హాజరుపర్చిన పోలీసులు



కొడంగల్ కోర్టు ముందు పోలీసుల బందోబస్తు

కొడంగల్, డిసెంబరు 9 (మేజర్ న్యూస్): లగచర్ల ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పోలీసు కస్టడీ ఆదివారంతో ముగిసింది. కోర్టు ఆదేశాల మేరకు పట్నం నరేందర్‌రెడ్డిని వికారాబాద్ జిల్లా కేంద్రంలో శని, ఆదివారం రెండు రోజుల పాటు పోలీసులు విచారించారు. హైదరాబాద్ మల్టీ జోన్–2 ఐజీ సత్యనారాయణ, వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తదితరులు పట్నం నరేందర్‌రెడ్డిని ప్రశ్నించారు. కోర్టు ఇచ్చిన రెండు రోజుల కస్టడీ ముగియడంతో సోమవారం పట్నం నరేందర్‌రెడ్డికి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి కొడంగల్ మున్సిఫ్ కోర్టులో హాజరు పర్చారు. అనంతరం పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు చర్లపలి జైలుకు తరలించారు. కోర్టు ఆవరణలో బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు విలేకరులతో మాట్లాడుతూ కోర్టులో న్యాయమూర్తి ముందు పట్నం నరేందర్‌రెడ్డి తనపై తప్పుడు కేసులు పెట్టారని, రెండు రోజుల పాటు జరిగిన పోలీసు విచారణలో లగచర్ల ఘటనతో తనకు సంబంధం లేదని వివరించినట్లు న్యాయవాదులు రాంచందర్‌రావు, లక్ష్మణ్, శుభప్రద్‌పటేల్ తెలిపారు.

# తెలంగాణ కల సాధనలో కీలకమైన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 09):
తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బర్లపాటి అరవింద్, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణు, కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల కృష్ణ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి అఖిలేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి మధు, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనుముదిరాజ్, బక్కని నర్సింగ్ రావు, మంకీ రాజు, మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, సుమన్ రెడ్డి, శశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.




# ఈ నెల 10 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

## ఎంపీడీవో వెంకన్నగౌడ్



బొంరాస్‌పేట్, డిసెంబరు 9 (మేజర్‌న్యూస్): ఈ నెల 10 నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో వెంకన్నగౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే క్రీడా పోటీలు బొంరాస్‌పేట్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగాలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు




బొంరాస్‌పేట్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 9 (మేజర్ న్యూస్): కాంగ్రెస్ జాతీయ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్‌లో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు హాజీబాబా, ఎన్.నర్సిములుయాదవ్, శాలివాహన మండల అధ్యక్షుడు కిష్టప్ప, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బ్యాగరి రాములు, సీనియర్ నాయకులు భీమయ్యగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, నర్సిములు ముదిరాజ్, హన్మప్ప, యువ నాయకులు లైజన్, కలీం తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులను పరిశీలించిన అధికారులు



బొంరాస్‌పేట్, డిసెంబరు 9 (మేజర్ న్యూస్): మెట్లకుంట నూతన బీటీ రోడ్డు పనులను డీఈ సోమవారం పరిశీలించారు. ఇటీవల మంజూరైన నూతన బీటీ డబుల్ రోడ్డు పనుల్లో భాగంగా సోమవారం పంచాయతీ రాజ్ డీఈ సుదర్శన్‌రావు, ఏఈ సురేందర్‌రెడ్డిలు కాంట్రాక్టర్ అరవింద్‌రెడ్డితో కలిసి కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ నర్సిములు నాయుడు, దివ్యాంగుల సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లేశ్ తదితరులు ఉన్నారు.

# ఘట్‌కేసర్ బంద్ సంపూర్ణం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 09):ఘట్‌కేసర్ రైల్వే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన ఘట్‌కేసర్ బంద్ పిలుపుమేరకు వ్యాపార, వాణిజ్య సంస్థలు తమ షాపులను, కళాశాలలు పాఠశాలలు బంద్ పాటించారు.

# వకీల్ సాబ్ వీరేందర్ రెడ్డికి కన్నీటి వీడ్కోలు

▶▶ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళి ▶▶ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, , నాయకులు నివాళులు

▶▶ వీరేందర్ రెడ్డికి కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ టిడిపి బిఎస్ పి నేతల ఘన నివాలులు







కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 9) షాద్ నగర్ గడ్డపై వకీల్ సాబ్, పేదల పోరాటాల బిడ్డగా పేరు గడించి రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక నూతన ఒరవడిని సృష్టించుకునీ ఓవైపు న్యాయవాది వృత్తి మరోవైపు రాజకీయరంగం తోపాటు తెలంగాణ ఉద్యమకారుడిగా, నియోజకవర్గంలో ప్రశ్నించే గొంతుకగా అందరి మన్ననాలను పొందిన షాద్ నగర్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాంద్ర వీరేందర్ రెడ్డికి జనాలు అంతిమ కన్నీటి వీడుకోలు పలికారు. కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన తాంద్ర వీరేందర్ రెడ్డి తెలుగుదేశం టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు తన వంతు సేవలు అందించారు. ధర్మం ,పేదల ,వైపు న్యాయంగా సేవలు అందిస్తూ ఎన్నో పర్యాయాలు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా ఎన్నికయ్యారు. ముక్కుసూటి నేతగా పేరు గడిచిన విషయం విధితమే

లి షాద్ నగర్ నియోజకవర్గ రాజకీయ చరిత్రలో తాంద్ర వీరేందర్ రెడ్డి ప్రస్థానం చిరకాలం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. వీరేందర్ రెడ్డి అంతిమ సంస్కారాల సందర్భంగా హాజరై ఆయన పార్థివదేహానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. వీరేందర్ రెడ్డి మరణం ఎంతో బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుమారుడు శ్రావణ్ రెడ్డి, విశాల దంపతులకు తన సానుభూతి తెలియజేశారు. తనలాంటి వారికి వీరేందర్ రెడ్డి లాంటివారు ఎంతో నిదర్శనమని అన్నారు. ముక్కుసూటి తత్వంతో నియోజకవర్గంలో తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ను సొంతం చేసుకున్నారని అన్నారు. నేటి రాజకీయాలు వీరేందర్ రెడ్డి అంటే తెలియని వారు ఎవరూ లేరని అలాంటి ప్రముఖ వ్యక్తి చేసిన సేవలు ఎల్లవేళలా గుర్తుండిపోతాయని అన్నారు. ముఖ్యంగా రైతుల కోసం రాజులేని పోరాటాలు జరిపారని అది ఎంతోమందికి నిదర్శనమని అన్నారు.

వీరేందర్ రెడ్డి పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఒకే మండలంలో పుట్టి పెరిగిన ఇద్దరూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలతో ముందడుగు వేశారు.. కలిసికట్టుగా తెలంగాణ ఉద్యమాన్ని ఈ నియోజకవర్గంలో ఉధృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.. ఇద్దరు నేస్తాలలో ఒకరైన న్యాయవాది తాంద్ర వీరేందర్ రెడ్డి కన్నుమూశారు.. తన స్నేహితుని మరణంతో మరో ఉద్యమకారుడైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కన్నీటి పర్యంతమయ్యారు. తనతో పాటు ఉద్యమానికి ఊపిరి పోసిన స్నేహితుని మరణాన్ని జీర్ణించుకోలేక పోయారు. సోమవారం జరిగిన ఆయన అంతిమయాత్రలో పాడెను మోసి తన చిరకాల మిత్రుడికి నివాళులు అర్పించారు.లివీరేందర్ రెడ్డి మృతి బాధాకరం – మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి వీరేందర్ రెడ్డి మృతి ఎంతో బాధాకరమని స్థానిక మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ నేత చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. వీరేందర్ రెడ్డి అంత్యక్రియల సందర్భంగా ప్రతాప్ రెడ్డి హాజరై ఆయన పార్థివదేహానికి ఘన నివాళులు అర్పించారు. నియోజకవర్గంలో వీరేందర్ రెడ్డి లాంటి ముక్కుసూటి మనస్తత్వం గల నాయకులు ఎవరూ లేరని ఆయన తన అభిప్రాయాన్ని చెప్పారు. ఎంతో నిజాయితీగా ఆయన ఆడంబరాలు లేకుండా జీవితాన్ని గడిపారని, వీరేందర్ రెడ్డి ఒక పట్టుదల ధైర్యం ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన సేవలు నియోజకవర్గంలో రైతులు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా వీరేందర్ రెడ్డి అంత్యక్రియలో హాజరైన షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, గున్న భీమయ్య, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కృష్ణారెడ్డి, రఘునాయక్, తిరుపతి రెడ్డి, చల్ల శ్రీకాంత్ రెడ్డి, గూడవీరేశం, శ్రీధర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, టిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, బెంది శ్రీనివాస్ రెడ్డి, టి .వెంకటరెడ్డి, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు, యారం శేఖర్ రెడ్డి, టీ. విష్ణువర్ధన్ రెడ్డి, సుందరయ్య, ప్రముఖులు న్యాయవాదులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు, జర్నలిస్టులు, పార్టీలకు అతీతంగా నాయకులు హాజరయ్యారు. తాంద్ర శ్రావణ్ రెడ్డి తండ్రిగారైన వీరేందర్ రెడ్డి అంత్యక్రియలు కార్యక్రమాలు నిర్వహించారు.

## ఫెండింగ్ బిల్లు చెలించే దాక పోరాటం చేస్తాం

మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 09): గ్రామ పంచాయతీల ఫెండింగ్ బిల్లు చెల్లించే వరకు పోరాటం కొనసాగిస్తామని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. చలో అసెంబ్లీ పిలుపుతోమాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న తమకు చెల్లించాల్సిన బిల్లులు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. తమ బిలులు చెల్లించమని ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా అరెస్ట్ చేస్తారా అని అడిగారు. బిల్లులు మంజూరు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభాకర్ అన్నారు.

## కన్నులపండువగా అయ్యప్పస్వామి పడిపూజ



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 9) ః చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ గురుస్వామి పాండు కరకములచే చైతన్యరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. గణపతి పూజ, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.... శరణం శరణం అయ్యప్ప..... స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో 18మెట్ల మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం అయ్యప్పస్వామి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. అయ్యప్పమాలధారణ స్వాములు పేటతుల్లి ఆడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు.

## అక్రమ భూ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు కేటుగాళ్ల రిమాండ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 09) : అక్రమ భూ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు కేటుగాళ్లను నార్సింగి పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట్ మండల గంధంగూడకు చెందిన నల్లగొప్పుల హరీష్‌గౌడ్(32), హైదర్‌షాకోట్‌కు చెందిన కొండు రాంప్రసాద్ రావు(52) లు భూ అక్రమ వసూళ్లకు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిర్మాణదారులను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరిపై ఓ ఫంక్షన్ హాల్ యజమానికి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09): ఏఐసీసీ జాతీయ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కందుకూరు మండల కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమానికి జిల్లాపరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డిలు ముఖ్యఅథితులుగా పాల్గొని మాట్లాడుతూ...సోనియాగాంధీ తెలంగాణ ప్రధాతని, తెలంగాణ ఇచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు. పదవులకు ఆశపడకుండా ప్రజల కోరిక మేరకు అహార్నిషలు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ప్రత్యేక రాష్ట్రంతో తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రే వంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ నాయక్, గంగుల ప్రభాకర్‌రెడ్డి,రాణప్రతాప్‌రెడ్డి, సులేమార్, ఎండిఅఫ్జల్‌బేగ్, సరికొండ పాండు, జగన్, సత్యనారాయణ, డిల్లీ శ్రీధర్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణ, సయ్యద్ అజీజ్, ప్రశాంత్‌కుమార్, పాండురంగారెడ్డి ,గాదేకుమార్, సౌడపు వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సును పునరుద్ధరించాలని వినతి

★ డిపో మేనేజర్‌కు తిప్పాయిగూడ సీపీఎం నాయకుల వినతి



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09) : ఆరుట్ల నుండి చౌటుప్పల్ వెళ్లె బస్సును తిప్పాయిగూడ గ్రామానికి వచ్చేలా బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం సీపీఎం నాయకులు డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు గోరెంకల నర్సింహ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆరుట్ల నుండి చౌటుప్పల్ వెళ్లె బస్సు గ్రామానికి రానందున ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో అనేక మార్లు వినతిపత్రాలు సమర్పించిన కూడా స్పందన లేదన్నారు. కావునా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్సును పునరుద్ధరించాలని కోరారు. లేని యెడల గ్రామ్థులతో కలిసి డిపో ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సీపీఎం మండల నాయకులు ఆవుల యాదయ్య, శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, నాయకులు ఒగ్గు ప్రభాకర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కమీషనరేట్ ముట్టడి విజయవంతం చేయాలి

★సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 09): ఆశావ ర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న సీఐటీయు ఆధ్వర్యంలో నేడు కమీషనరేట్ ముట్టడి విజయవంతం చేయాలని మండల సీఐటీయు కన్వీనర్ బుట్టి బాల్ రాజ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఆశావర్కర్లు మండల వైద్యాధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు సుశీల, సంధ్య, విజయ, రాధిక, అఫ్రోజ్, లక్ష్మీదేవి,పోశమ్మ, భాగ్యలక్ష్మి, అశ్విని, అండాలు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# జంతువు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఏబిసి కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



ఏబిసి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 09) : మున్సిపాలిటీలో జంతువు నియంత్రణ కేంద్రం ప్రారంభంతో మున్సిపాలిటీలో ఇక నుండి కుక్కల బెడద తగ్గనున్నదని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో నిర్మించిన జంతువు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని కమిషనర్ వీరారెడ్డితో కలసి సోమవారం ప్రారంభించారు. ఏబిసి కేంద్రం ప్రారంభాన్ని మొదట స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. ఏబిసి కేంద్రాన్ని ప్రారంభంతో తమకు ఇబ్బందులు కలుగనున్నాయి అంటూ ప్రజా ప్రతినిధులను, అధికారులను అడ్డుకున్నారు. ఎట్టకేలకు పోలీసులు, చైర్మన్ సర్ది చెప్పడంతో ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, వెటర్నరీ డాక్టర్ సుష్మా, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జంతువు కుటుంబ నియంత్రణ దృశ్యం.



ఏబిసి కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- ఆర్బీఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి



బషీరాబాద్,మేజర్ న్యూస్ డిసెంబర్ 09 ): బషీరాబాద్ మండల పరిధిలో ఎక్మాయి గ్రామంలో సోమవారం రోజున ఆర్బి ఓ ఆల్.సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని యువతీ యువకుల కోసం ఉచిత శిక్షణ కంప్యూటర్, కుట్టుమిషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆర్బీఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువతీ, యువకులు స్వయం ఉపాధితో ఎదగాలని, ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ ను నేర్చుకోవడం ద్వారా ప్రైవేటు సంస్థలలో ఉపాధి పొందవచ్చు,మహిళలు కుట్టు మిషన్ ద్వారా ఆర్థిక పరంగా ఎదగవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మణిరత్నం,సతీష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు శంకరప్పా, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, రమేష్ దాదా, గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజలకు మెరుగైన సౌకర్యాలే మా ప్రాధాన్యత"

- శ్రీ రామ్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 09):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.14లోని శ్రీ రామ్ నగర్ కాలనీలో సోమవారం మున్సిపల్ సాధారణ నిధులు రూ.5.40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే మా ప్రాధాన్యత. ఈ రోడ్డు నిర్మాణం వల్ల స్థానిక ప్రజల రవాణా సమస్యలు తీరుతాయని ఆశిస్తున్నాం. మున్సిపాలిటీ అభివృద్ధికి పటిష్టంగా కృషి చేస్తాం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సాల్వీడ్‌లో స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 09): కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తమకు అప్పగించిన తరగతి గదులను చక్కగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా బొల్లు అర్చన, జిల్లా విద్యాధికారిగా రేణి భరత్, కలెక్టర్ గా కొండా శివకుమార్, విద్యాశాఖ మంత్రిగా ల్యాగల హారిక మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి తరగతి గదులను చక్కగా నిర్వహించిన విద్యార్థి ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్, పాఠశాల చైర్మన్ యాదమ్మ రాములు, ఉపాధ్యాయ బృందం శ్రీమన్నాన్, స్వయం ప్రకాష్, తులసి నాయక్, వెంకటేష్, రమేష్ కుమార్, ప్రసాద్, కేశవులు, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు రాములు విద్యార్థులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ 77 వ జన్మదినం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం రాజు , అందె శ్రీరామ్మూర్తి, టిపిసిసి కార్యదర్శి, కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ లు హాజరై కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాలి బాలాజీ మాట్లాడుతూ సోనియా గాంధీ త్యాగశిలి, ధీరవనీత అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆమె తెగువ, ఇచ్చిన మాటకోసం ఎంత నష్టాన్ని అయినా భరించిన ధైర్యశాలి అని అన్నారు. ఆమె నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామారావు, నళినికాంత్, రాజేష్ గౌడ్, పి అర్ నాయుడు, సాయి, మణికంఠ, వెంకటేశ్వర్లు, జీవన్, రైన్ ట్రీ పార్క్ కృష్ణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సోనియా తెలంగాణ రాష్ట్ర ప్రదాత : డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి

అల్లాపూర్, మేజర్ న్యూస్ :60 ఏళ్ల ఆకాంక్షను .. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆశలకు%ౌ% ప్రాణం పోసిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారము శ్రీమతి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వెంగళరావు నగర్ డివిజన్ %ూ.+% కాలనీ వద్ద ఉన్న శ్రీ సాయి సదన్ మానసిక వికలాంగుల కేంద్రం లో డాక్టర్ రవి శేఖర్ రెడ్డి మానసిక వికలాంగులతో కలసి వారి హర్షధ్వానాల మధ్య కేక్ కట్ చేసి వారికి కేక్ తో పాటు బిస్కట్స్, మిఠాయిలు పంచి పెట్టారు.మీరు నిండు నూరేళ్ళు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా సేవ లో ఆనందం గా వుండాలని ఆకాంశిస్తున్నామన్నారు.కార్యక్రమములో సాయి సేవా సదన్ ఆర్గనైజర్స్ ప్రిన్సిపాల్ స్వప్న,అర్గనైజర్స్ పద్మ, స్వరూప,కళ్యాణి, నాగరాజు, నాళం రాజు గుప్తా,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదినం

## -విద్యార్థులకు పండ్లు పంపిణీ



విద్యార్థులకు పండ్లను పంపిణీ చేస్తున్న కట్ట ఆంజనేయులు గౌడ్.

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 09):ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను చౌదరిగూడలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్. భోజ రెడ్డి, బి. శ్రీనివాస్ గౌడ్,పి. నర్సింగ్ ముదిరాజ్, ఎస్. నరసింహ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత భారతం మన గమ్యం

## వై యెస్ ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అవినీతి అనేది ఒక వ్యక్తి లేదా ఒకరి లాభం కోసం అక్రమ ప్రయోజనాలను పొందేందుకు లేదా అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి అధికారంలో ఉన్న వ్యక్తి లేదా సంస్థచే నిర్వహించబడే ఒక రకమైన నిజాయితీ లేక నేరపూరిత నేరం అని అవినీతిని సమాధి చేద్దాము అనే కార్య క్రమముగా నివహించిన కార్యక్రమమని వై యెస్ ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై యెస్ ఆర్ మూర్తి అన్నారు. అవినీతి మన భారత దేశాన్ని ముక్కలు ముక్కలు గా విడగొట్టి నేదో ఏంటో కుంచించుకు పోయినదని అని భారతీయుల ఖనిజాలు, ఐశ్వర్యము కొల్లకొట్టుకు పోయారని , నేడైనా మేల్కొని మన భారత సౌర్యభామాన్ని నిలబెట్టుకుని , ప్రపంచ దేశాలలో ఉన్నత మైన దేశముగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమములో రచయితలు సంగీతజ్ఞులు అదే అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు.

ఇండస్ట్రీయల్ కారిడార్‌కు భూములు ఇచ్చేందుకు

# ముందుకు వచ్చిన రైతులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 9 (మేజర్‌న్యూస్): దుద్యాల మండల పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు కోసం రైతులు ముందుకు వస్తున్నారు. సోమవారం హకీంపేట్ గ్రామానికి చెందిన 45 మంది రైతులు 80 ఎకరాల 23 గుంటల భూమిని తహసీల్దార్ కిషన్ నాయక్‌కు అంగీకార పత్రాలు అందించారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



జిల్లేడ్ చౌదరిగూడెం, డిసెంబర్ 9, (మేజర్ న్యూస్ ):మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ స్ఫూర్తి ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం నాడు జిల్లేడ్ చౌదరిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం జరిపి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని గ్రామాలలో గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. అందుకు గ్రామాలలో కార్యకర్తలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. రాబోయే పంచాయతి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ గౌరవ అధ్యక్షులు అమృతం దామోదర్, మాజీ ఎంపిటిసి పిట్ట రజిత, పద్మారం మాజీ సర్పంచ్ చెనిగారి లక్ష్మి సుధా నర్సింలు, మండల ఎస్సి సెల్ నాయకులు ఎర్రగడ్డ అశోక్, సాయిలు, నర్సింలు, కాస్లాబాద్ మాజీ సర్పంచ్ గోపాల్, ఏజాజ్ అలీ, వెంకట్ రాములు, మండల ఎస్టీ సెల్ నాయకులు చందు నాయక్, మాసుల సత్తయ్య, ఎల్లేశ్వర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది - మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి

యాచారం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తుందని, బలహీన వర్గాలకు ఎప్పుడు కాంగ్రెస్ అండగా ఉంటుందని యాచారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గున్ గల్ గ్రామానికి చెందిన 80 మంది దివ్యాంగులకు, సోమవారం గున్ గల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత బస్ పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని, బస్ పాసులు అందించి మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజులో భాగంగా, దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. 6 గ్యారంటీలతోపాటు, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రతి ఒక్క సమస్యపై, ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని, రాబోవు రోజుల్లో విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రజలకు అందించడం కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ డైరెక్టర్ మచ్చ లక్ష్మణ్, సేవాదళ్ మండల అధ్యక్షులు పూజారి



రాకేష్ కుమార్,మండల యూత్ ఉపాధ్యక్షులు గొట్టం మహేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మన్నే రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గిరమోని సుధాకర్, చిలుకూరి సత్యనారాయణ, బుర్కి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుస్సు రఘు రెడ్డి, పొడి శెట్టి కృష్ణమూర్తి, ఆవ గిరి, చంచల మధుసూదన్, కాల్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పదునెట్టాంబడి అయ్యప్ప మహాపడిపూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 05): కందుకూరు మండల కేంద్రంలో పదునెట్టాంబడి అయ్యప్ప మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. నేదునూరు గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి యాదయ్య సోమవారం మండల కేంద్రంలోని చందుపట్ల దేవేందర్‌రెడ్డి పంక్షన్ హాల్లో ముకుంద చారీ గురుస్వామి, రామ శర్మ గురుస్వామి, నేదునూరు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో 18 వ మెట్టు పూజలో భాగంగా అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప భక్తి పాటలతో భక్తులను అలరించారు. కార్యక్రమంలో నేదునూరు మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, సాధ మల్లారెడ్డి, కొంతం జంగారెడ్డి, ఇంద్రకంటి రమేష్ గౌడ్, రాకేష్ గౌడ్, దేవంరకొండ రాములు, కాషమోని యాదగిరి, గణేష్, రాములు గౌడ్, మల్లేష్ యాదవ్, బాణాల శేఖర్, నరమోని దామోదర్, ఎం.మల్లేష్, యాదయ్య, పడమటి జైపాల్‌రెడ్డి, కిషోర్, ప్రవీణ్, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ముగింపు దశకు చేరిన జూ పార్క్ టు-ఆరాంఘర్ ఫ్లై ఓవర్ భారీ బ్రిడ్జి నిర్మాణ పనులు

### నూతన సంవత్సరంలోగా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి

సిటీబ్యూరో,డేజర్‌న్యూస్ః గత చాలా ఏళ్ళుగా పురానాపూల్ జాతీయ రహదారినుంచి ఆరాంఘర్‌వరకు వెళ్ళేందుకు వాహనాదారులు రాకపోకలు కొనసాగించడంలో నానా అవస్థలకు గురిఅయ్యేవారు. ఈ ప్రధాన జాతీయ రహదారిలో తరచుగా ట్రాపిక్ సమస్యలు పట్టిపీడిచేవి. పేరుకు జాతీయ రహదారి అయినా,నిత్యం ఈ మార్గంలో ట్రాపిక్ సమస్యలుమాత్రం తప్పేదికాదు. ఇరుకుగానున్న ఈ జాతీయ రహదారిని మరింత వెడల్పుగా మార్చడమేగాక, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణమే తగిన శరణ్యమని భావించింది. అందులో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ భారీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు కాస్త నత్తనడకగా కొనసాగినప్పటికి,మొత్తానికి నూతన సంవత్సరంలోగా ఈ బ్రిడ్జిని లాంఛనంగా ప్రారంభించేందుకు నిర్మాణ పనులన్ని ముగింపు దశకు చేరింది. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకల్సి రూ.638కోట్ల వ్యయంతో 4.1 కి. మీటర్ల పొడవు,ఆరు లైన్ల వెడల్పుతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ముగింపు దశకు చేరింది. ప్రస్తుతం శివరాంపల్లిలోగల పోలీస్ అకాడమీ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిమీదికి ఏక్కే లోయర్ బ్రిడ్జి నిర్మాణ పనులు, హసన్‌నగర్ చౌరస్తావద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జినుంచి దిగే ప్రాంగణం నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణ పనులు మినహా,అన్ని పనులు ముగింపు దశకు చేరింది. జి.హెచ్.ఎం.సి. అధికారులు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి శరవేగంగా పావులు కదుపుతున్నారు. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి ప్రారంభం అయితే, ఇక పురానాపూల్ జాతీయ రహదారినుంచి ఆరాంఘర్ చౌరస్తాకు కేవలం 10 నిమిషాల్లో చేరుకో వడమేగాక, శంషాబాద్ ఏయిర్ పోర్టుకుకూడ అక్కడినుంచి మరో 10 నిమిషాల్లో వాహనాల్లో చేరేందుకు ఎంతో వీలు కలుగుతుంది.జూ పార్కు-ఆరాంఘర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తితో ట్రాఫిక్ సమస్యలు స్వస్తి-సంఘ సేవకుడు పవన్‌కుమార్ గత చాలా ఏళ్లుగా జూ పార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తాకు వెళ్ళె జాతీయ ప్రధాన ర హదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తేదని,దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు వాహనాదారులను ఎంతో ఇబ్బందికి గురిచేసేవని స్థానిక సంఘ సేవకుడు పవన్‌కుమార్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిధులతో భారీ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు శ్రీకారంచుట్టి, న్రిర్మాణ పనులు పూర్తి కావడానికి కాస్త ఆలస్యం అయినప్పటికి,ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చివరి దశకు చేరడం ఎంతో ప్రశంసనీయమని, ఈ బ్రిడ్జి నిర్మాణంకోసం రాత్రిం,బవళ్లు ఎంతో శ్రమించిన ఇంజినీర్ల,కార్మికుల సేవలు ఎంతో వెలకట్టలేనివన్నారు.

## యాచారంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



యాచారం, మేజర్ న్యూస్( డిసెంబర్ 9): యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధినేత్రి సోనియా గాంధీ 78వ పుట్టినరోజును కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని, కొట్లాడి, ప్రాణలు కోల్పోయి ఎంతోమంది అమరులు అసువులు బాసిన తీరుకు, వారి త్యాగాలకు గుర్తింపుగా సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ ప్రకటన చేసి, తెలంగాణ ప్రజల గుండెల్లో తల్లిగా నిలిచిందని అన్నారు. ప్రజల క్షేమం ఎప్పుడు కోరుకునే సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాస్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు గులాం అక్బర్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, యాచారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాష్, తెలంగాణ ప్రదేశ్ కమిటీ యాచారం మండల సేవాదాల అధ్యక్షులు పూజారి రాకేష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ దింది రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, గుండ్లపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ లను నిర్బంధించిన పోలీసులు



కేశంపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 9): గత ప్రభుత్వ హాయంలో గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసిన బిల్లులను తక్షణమే ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు హైదరాబాదు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పోలీసులు నిర్బంధిస్తారా అని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో12,769 గ్రామ పంచాయతీలలో పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వం చెల్లించాలని, తెలంగాణ సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో,శాంతియుత మార్గంలో నిరసన తెలుపడానికి హైదరాబాదుకు వెళుతున్నారన్న సమాచారం మేరకు సోమవారం ఉదయంమే కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, కొత్తపేట్ మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, తిరుమల రెడ్డి శ్రీనివాస్ లకు కేశంపేట్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేశంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. మధ్యాహ్నం సొంత పుచీకతో విడుదల చేశారు.

## నిషేధిత ఈ-సిగరేట్లను అమ్ముతున్న నిందితుడిని పట్టుకున్న సౌత్ జోన్ టాస్కఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనిషేధిత ఈ-సిగరేట్లను అమ్ముతున్న ఓ నిందితుడిని సౌత్ జోన్ టాస్కఫోర్స్ టీమ్,సౌత్ జోన్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు 4లక్షల విలువగల సిగరేట్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్కఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కిషన్‌బాగ్‌కు చెందిన మహ్మాద్ ఆర్‌బాజ్ (28) గతంలో అల్లం వ్యాపారం చేసేవాడు. అ వ్యాపారంలో తీవ్ర నష్టం రావడంతో ఆర్థిక ఇబ్బందులు పట్టిపీడించాయి. ఆర్థిక సమస్యలను బయటపడేందుకుగాను నిందితుడు నిషేధిత ఈ -సిగరేట్లను అమ్మి అధిక డబ్బులను సంపాదించుకోవచ్చని తగిన పథకాన్ని రచించాడు. అందులో భాగంగా ముంబాయికి చెందిన మనోజ్ అనే వ్యక్తితో నిషేధిత ఈ -సిగరేట్ల వ్యాపార లావా దేవీలు కొనసాగించేందుకు తగిన ఒప్పందం చేసుకుని, అతనినుంచి నిషేధిత సిగరేట్లను నగరానికి తీసుకువచ్చి, తనకు తెలిసిన వినియోగదారులకు అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, వల పన్ని తమ పోలీసులు నిందితుని పట్టుకుని,అతనివద్దనున్న నిషేధిత ఈ-సిగరేట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదనపు డి.సి.పి. పేర్కొన్నారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర,ఎస్.ఐ.లు జి. ఆంజనేయులు,కె. నరి